కొత్తగా 8,298 పెన్షన్లు మంజూరు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అర్హత ఉన్న వివిధ కేటగిరీల వారికి కొత్తగా 8,298 పెన్షన్లు మంజూరు చేసినట్టు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం అవ్వ తాతలకు జగనన్న ప్రభుత్వం పెంచి ఇస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుకను రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజమహేంద్రవరం నుండి ప్రారంభించిన నేపథ్యంలో అమలాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమకు పెన్షన్ మంజూరు చేయాలని పలు ధఫాలుగా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ పెన్షన్ పొందని వారు ప్రభుత్వం కల్పించిన మార్గదర్శకాలతో పెన్షన్ పొందడం వారిలో సంతృప్తి కలుగుతుందని తెలిపారు. జిల్లాలో డిసెంబర్ 2022 నాటికి 2,500 రూపాయలుగా ఉన్న పెన్షన్ పెంపు ద్వారా 2,750 రూపాయలు చొప్పున జిల్లాలో 4 కోట్ల 97 లక్షల రూపాయలు లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జనవరి 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో మండల, మున్సిపల్ కేంద్రాల్లో పెన్షన్ పెంపు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వి. శివశంకర్, అడిషనల్ డైరెక్టర్ జిలాని, అమలాపురం మున్సిపల్ కమిషనర్ వివిపి నాయుడు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - అమలాపురం : ఏపీ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధికారులు రూపొందించిన నూతన సంవత్సర డైరీని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంటిబాబు, డీఈఈలు అన్యం రాంబాబు, పిఎస్ రాజ్ కుమార్, వివిధ సచివాలయాలకు చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగుల ఆందోళన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని పెద్దనాపల్లిలో గ్రామ సచివాలయం వద్ద పెన్షన్ లబ్ధిదారులైన వృద్ధులు, వికలాంగులు గ్రామ సచివాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ప్రతినెల ఒకటవ తేదీన పింఛను ఇంటింటికీ వాలంటీర్ అందించే వారని, ఈ నెల గ్రామ సర్పంచ్ ఇంటికొచ్చి పింఛన్లు తీసుకోవాలని చెప్పడంతో లబ్ధి దారులు నిరసన చేపట్టారు. వికలాంగులు, వృద్ధులు వెళ్ళ లేని స్థితిలో ఉంటే రాజకీయ లబ్ధి పొందాలని వైఎస్సార్ పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్, ఇంటికొచ్చి పింఛను అందుకోవాలని చెప్పడంతో మూడు రోజుల నుండి పింఛను అందక అవస్థలకు గురవుతున్నారు. అధికారులు పట్టించు కోలేదు అని వారు వాపోయారు. ప్రతి నెల మాదిరి ఒకటవ తేదీన ఇంటింటికీ యథావిధిగా అందించాలని లబ్ధి దారులు డిమాండ్ చేశారు.

జనాదరణ ఓర్వలేకే ఆంక్షలు

విశాలాంధ్ర - అనపర్తి : రాష్ట్రంలో చంద్రబాబు సభలు, రోడ్ షోలకు అశేష జనాదరణ పెరగడంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి 160 ఏళ్ల క్రితం ప్రవేశపెట్టిన పోలీస్ యాక్ట్ అడ్డుపెట్టుకొని రోడ్డు షో, రోడ్డుపక్క సమావేశాలకు ఆంక్షలు విధించడం దురదృష్టకరమని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లమిల్లి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నిరంకుశత్వానికి ఆయన వ్యవహరిస్తున్న తీరు అద్దం పడుతుందని విమర్శించారు. చంద్రబాబు రాష్ట్ర పర్యటనపై ఆంక్షలు ఎత్తివేయాలని ఈ సందర్భంగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల టీడీపీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), జిల్లా తెలుగు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మామిడిశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో వీఆర్ఏ మృతి

విశాలాంధ్ర-గోపాలపురం : ఉద్యోగమే పరమావధిగా భావించి విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ షేక్ మాబు నిర్వహణలో గుండెపోటుతో మరణించిన సంఘటన మండలంలోని వెంకటయ్యపాలెం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం షేక్ మాబు ఇటీవల ప్రభుత్వం నిర్వహించే భూముల సర్వేలో భాగంగా యథా ప్రకారం ఉదయం 7:30 గంటలకు సర్వే నిర్వహించ బోయే రైతులకు సమాచారం ఇచ్చేందుకు బయలుదేరాడు. తను మోటర్ బైక్ పై వెళుతుండగానే గుండెపోటుకు గురవడం తో స్థానికులు గోపాలపురం సీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచన మేరకు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు బంధువులు తెలిపారు. బాబు మృతికి ఎమ్మార్వో జి. రవీంద్రనాథ్, రెవిన్యూ సిబ్బంది తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సానుభూతిని తెలియజేసిన వారిలో సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ సునీత, వీఆర్వోల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాసిం శ్రీనివాస్ తదితరులున్నారు.

బస్సు ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - రావులపాలెం : ఆర్టీసి బస్సు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన రావులపాలెం జాతీయరహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక అరటి మార్కెట్ యార్డు ఎదురుగా రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని రాజమండ్రి వైపు నుంచి నరసాపురం వెళుతున్న కొవ్వూరు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం వెంకటరమణ తెలిపారు. మృతుడు మతి స్థిమితం లేకుండా సుమారు ఆరు నెలలుగా స్థానికంగా భిక్షాటన చేస్తూ ఉంటాడని తెలిసింది.

సీపీఎస్ రద్దు చేయండి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సిపిఎస్‌ని రద్దు చేయాలని కోరుతూ మంగళవారం కొత్తపల్లి యూటీఎఫ్ మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, కొత్తపల్లి ఎంఆర్సి నుండి ఉప్పాడ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా యుటిఎఫ్ ట్రెజరర్ గణేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి సిపిఎస్ రద్దు హామీని అమలు చేయాలని, మాట నిలబెట్టుకోవాలన్నారు. సిపిఎస్ రద్దు అయ్యే వరకు యూటీఎఫ్ పోరాటాలు కొనసాగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జోకా ప్రసాద్, అధ్యక్షుడు గీసాల రాజు, కోశాధికారి వీరబాబు, గౌరవ అధ్యక్షులు బత్తుల సత్యనారాయణ, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సభలో అపశృతి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పింఛన్లు పెంపు సందర్భంగతా మంగళవారం స్థానిక ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో సీఎం బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు వృద్ధ మహిళలను, డ్వాక్రా మహిళలను తరలించారు. సభా మైదానం కిటికిటలాడింది. ఈ సమయంలో ఒక వృద్ధ మహిళ బస్సు నుండి దిగి జారి పడిపోవడంతో కాలి నలిగింది. వెనువెంటనే వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయిపూలే కృషి

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక జెఎన్‌టియుకె సెనేట్‌హాల్లో మహిళాసాధికారత, గ్రీవెన్స్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త, భారత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే 192వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి జివిఆర్ ప్రసాదరాజు, గౌరవ అతిథులుగా రెక్టార్ కెవి రమణ, రిజిస్ట్రార్ ఎల్ సుమలత, ఓఎస్‌డి డి కోటేశ్వరరావు పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్, ఛారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత శరీర & అవయవ దాతల సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ గూడూరు సీతామహాలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన సావిత్రిబాయి పూలే నుంచి ప్రస్తుత ఆధునిక సమాజంలోని మహిళలు ఎన్నో జీవిత పాఠాలు నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విశిష్టఅతిథి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పాఠశాలను నెలకొల్పి స్త్రీ విద్యకై పాటుపడిన సావిత్రిబాయి పూలే మహిళలు అందరికీ మార్గదర్శకురాలిగా నిలిచారన్నారు. ఎన్నో సవాళ్లను, అవాంతరాలను ఎదుర్కొని తాను అనుకున్న లక్ష్యానికి చేరుకున్న సావిత్రిబాయి పూలే నుంచి ఎన్నో ఆదర్శమైన పాఠాలను నేటి తరం మహిళలు నేర్చుకోవాలన్నారు. సావిత్రిబాయి పూలే వంటి వారి జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొంది ఉన్నత శిఖరాలకు చేరుకువాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, మహిళా అధ్యాపకులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

8న గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లాలో ఈ నెల 8న జరిగే ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టుహాల్‌లో కలెక్టర్ కృతికా శుక్లా.. డీఆర్‌వో కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణపై సమన్వయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గండేపల్లి మండలం, సూరంపాలెంలోని ఆదిత్యా విద్యా సంస్థల ప్రాంగణంలోని ఏడు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 4,782 అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. పరీక్ష ఉదయం 10 గం. నుంచి 12 గం. వరకు, మధ్యాహ్నం 2 గం. నుంచి 4 గం. వరకు జరుగుతుందన్నారు. గ్రేస్ పీరియడ్‌తో కలుపుకొని ఉదయం 9.45 గం. వరకు, మధ్యాహ్నం 1.45 గం. వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని.. సీసీటీవీల నిఘాకు చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూం నుంచి ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లు తరలించడం దగ్గరి నుంచి చివరి వరకు ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రం కోడ్, గది, సీటింగ్‌కు సంబంధించిన వివరాలు అభ్యర్థులకు స్పష్టంగా తెలిసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేయాలని సూచించారు. గర్భిణీలు, అంధులు వంటి వారికి గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. స్క్రైబ్ అవసరమైన వారికి అందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పరీక్ష గదిలోకి హాల్ టికెట్, గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పెన్‌ను మాత్రమే అనుమతించాలని.. స్మార్ట్ వాచ్, క్యాలిక్యులేటర్ వంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అనుమతించకూడదని సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కృతికా శుక్లా స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయకుమార్, పశు సంవర్ధక అధికారి డా. సూర్యప్రకాష్, సాంఘిక సంక్షేమ అధికారి జె.రంగలక్ష్మీదేవి, డీపీవో ఆర్.విక్టర్ తదితరులు హాజరయ్యారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల పాఠశాలలో మంగళవారం ఇగ్నైటెడ్ హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 190వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వనిత ఆధ్వర్యంలో 75దివ్యాంగ బాలికలకు పండ్లు పంపిణీచేశారు. ఇగ్నైటెడ్ హెల్పింగ్ సమన్వయకర్త సఫియా మానస మాట్లాడుతూ పురుషులతో పాటు సమానంగా స్త్రీల చదువుకోసం సావిత్రిబాయి ఎంతో కృషిచేశారన్నారు. వనిత సమన్వయకర్త పావని మాట్లాడుతూ బాలికలంతా సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకుని విద్యావంతులు కావాలన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గౌతం, డిప్యూటీడైరెక్టర్ మహేష్, జనరల్ సెక్రటరీ మాలింబాషా, లక్ష్మిసౌజన్య, వరదా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో: నవ సమాజ నిర్మాణానికి కృషి చేసిన వీర వనిత, సంఘసంస్కర్త, భారత సంతతికి చెందిన సావిత్రీభాయ్ పూలే జయంతి రోజును మహిళా దినోత్సవంగా ప్రకటించాలని అంబేడ్కర్ కోనసీమ జిల్లా బీసీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. స్వర్గీయ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రీ బాయ్ పూలే జయంతి కార్యక్రమాన్ని మండపేటలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీ బాయ్ పూలే 192వ జయంతి వేడుకల్లో నియోజక వర్గంలో ఉన్న బీసీ నాయకులు పాల్గొన్నారు. మంగళవారం స్థానిక పెద్ద కాలువ వంతెన వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి తొలుత మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరరావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సావిత్రీ బాయ్ పూలే చిత్ర పటానికి 27వ వార్డు కౌన్సిలర్ నీలం దుర్గమ్మ, జాతీయ బీసీ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోన సత్యనారాయణ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ పోతంశెట్టి వర ప్రసాద్, బీసీ నాయకులు వీరమల్లు శ్రీనివాస్, శెట్టిబలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు పెంకె గంగాధర్, దుగ్గిరాల రాంబాబు, సూరంపూడి సత్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కరపలో : కరప మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలల్లో సావిత్రిబాయి 192వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్టు ఎంఈఓ బులి కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ భారతదేశంలో స్త్రీలకు చదువుకునే హక్కు లేని కాలంలో స్త్రీల హక్కుల కోసం పోరాడి, విద్యను అభ్యసించి, తొలి ఉపాధ్యాయునిగా ఎంతోమందికి విద్యను అందించారని ఆమె తెలిపారు. గొడ్డటిపాలెం, వేలంగి, కరప, గురజనాపల్లి, తదితర గ్రామాలలో మండల పరిషత్ అధ్యక్షురాలు పెంకె శ్రీలక్ష్మీ సత్తిబాబు, సర్పంచులు సవిలే నీలిమ రాజేష్, సాదె ఆశాజ్యోతి లోహిదాస్, వాసంశెట్టి శ్రీనివాస్, తదితరల ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్టు ఎంఈఓ తెలిపారు.

గండేపల్లిలో: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల ప్రాంగణంలో గ్రంథాలయ విభాగం వారి ఆధ్వర్యంలో మంగళవారం ప్రముఖ సంఘ సంస్కర్త తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ

సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం, అంతులేని వివక్షతను ఎదుర్కొంటూ బాలికా విద్యకు సావిత్రిబాయి పూలే నాంది పలికారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్. రమాశ్రీ, డాక్టర్ రాధ, డాక్టర్ యు. రాజ్యలక్ష్మి, డాక్టర్ వానతి, డీన్ జేడి వెంకటేష్, గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల లేసి జయంతి వేడుకలు ప్రత్తిపాడు నియోజవర్గ బిసి సంఘం అధ్యక్షులు గోంప శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. అలాగే మినర్వా విద్య సంస్థల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌బి చౌదరి, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, మహిళ ఉపాధ్యాయులు అందరూ కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల బిసి అధ్యక్షులు ఓమ్మి గంగరాజు, కిర్లంపూడి మండల బిసి అధ్యక్షులు నైదాన రఘు, మదినే నూకరాజు, నల్లమిల్లి నానాజీ, స్వర్ణపుడి కోటేశ్వరరావు, దొడ్డి శ్రీనివాస్, సానబోయిన పెద్ద, కుశరాజు, కొర్ని ప్రకాష్, కుండల శ్రీనివాస్, వెదురుపాక అప్పన్న, ఉప్పలపు చంద్ర, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో : మండల కేంద్రంలోని సావిత్రిబాయి పూలే జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అయిన సావిత్రి బాయి ఆధునిక విద్య ద్వారనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని గట్టిగా నమ్మి ఆమె తన భర్త జ్యోతి రావ్ పులేతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పివి ప్రసాదరావు, పంచాయతీ విస్తరణాధికారి శ్రీనివాస్, సెక్రటరీ కృష్ణ, ఏఓ సురేందర్ రెడ్డి, ఆఫీసు సిబ్బంది భాగ్యలక్ష్మి, ప్రశాంతి, ఏఎన్ఎమ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో : అమలాపురం మండలం బండారులంక గ్రామ దంగేటి వారి పాలెంలో ఉన్న ఎంపీపీ స్కూల్‌లో చైర్మన్ బొట్టు పండు అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 192వ జయంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటా నికి పూలమాల వేశారు. సునీత మాట్లాడుతూ ఆడ పిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సావిత్రిభాయ్ పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం పేపకాయల చంద్రరావు, రాయుడు నాగ రాజారావు, రాయుడు త్రినాధ రావు, దంగేటి సత్తిపండు, దంగేటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ప్రజా సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర - దేవరపల్లి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి అందరి సంక్షేమం కోసం పాటుపడుతున్నారని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. రాజమహేంద్రవరంలో ముఖ్యమంత్రి జగన్ సభకు మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలనుండి పెన్షన్లు తదితర పథకాల లబ్ధిదారులు భారీగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసిన బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజమండ్రి తరలి వెళుతున్న బస్సులను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్ రావు, నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు, నరహరిశెట్టి రాజేంద్ర బాబు, ఆచంట అనసూయ, కడిమి వీర కుమారి, ఆచంట సురేష్, కృష్ణంపాలెం ఎంపీటీసీ సత్తి జగదీశ్వర్ రెడ్డి, బొంత భరత్ బాబు, కదలి హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జొన్నాడ

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన మండల తెలుగుదేశం ఎస్సీసెల్ అధ్యక్షుడిగా ఉప్పూడి గ్రామానికి చెందిన జొన్నాడ రాజారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మురమళ్ళలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాట్రేనికోన మండల ఎస్సీ సెల్ సమావేశం ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది. మండల ఉపాధ్యక్షుడిగా పలివెల చిన్న, ప్రధాన కార్యదర్శిగా అరుణ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ నూతన కార్యవర్గంను అభినందించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఎస్సీ ఏరియాలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని, మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాయకులునాగిడి నాగేశ్వరావు, నడింపల్లి సుబ్బరాజు, ఇసుకపట్ల వెంకటేశ్వరావు, చెల్లి అశోక్, పోద్దోకు నారాయణరావు, ఇసుకపట్ల రాంబాబు, చెల్లి సురేష్, వెంట్రు సుదీర్, జనిపెల్ల సోమన్న, సత్తాల ప్రసాద్, బీర అంబేద్కర్, గోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల కూచిపూడి నాట్య ప్రదర్శన

విశాలాంధ్ర - కొత్తపేట : వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల పరిధిలోని వానపల్లి గ్రామంలో సంత మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారతీయ సాంప్రదాయ నృత్య ప్రదర్శనలో ది వెంకట్రాయ నాట్య కళాబృందం రాజమండ్రి వారి ఆధ్వర్యంలో గురువు కోలా రాము అధ్యక్షతన చిన్నారులు వినయ్, లాస్యవీరఅమృతవల్లి, తేజశ్రీ, వేద, తీర్థశ్రీ, తనూష, శివాని మహేశ్వరి, వాగ్దేవి, కావ్య, రాజి, శ్రావణి తదితరులు సాంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు, గురువు కోలా రాము, చిన్నారులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - పెదపూడి : మండల కేంద్రమైన పెదపూడిలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధితులు అమలదాసు మంగ, గాడ దుర్గల కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామర్శించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన బాధిత కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సమకూర్చిన రూ.30వేల ఆర్థిక సహాయాన్ని, నెలకు సరిపడా సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ మీసాల నాగరాజు, ఎంపీటీసీ సమ్మంగి దుర్గ ప్రసాద్, పందిరి సూరిబాబు, అందుగుల అబ్బు, పొనగంటి రామకృష్ణ, బందారు శోభన్ బాబు, కట్టల సత్తిబాబు, పప్పు సింహాచలం, సిమ్మ రోశయ్య, మార్ని వెంకటరావు, రాపర్తి రమణ, ఈదేటి రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

కరపలో ఇదేం కర్మ

విశాలాంధ్ర - కరప : కాకినాడ రూరల్ నియోకవర్గం, కరప మండలం కరప గ్రామంలో మంగళవారం 32వ రోజు ఇదేం కర్మ మన రాష్ట్రానికి, ఇంటింటికి మీ అనంతలక్ష్మి కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికి వెళుతూ గ్రామ ప్రజల యోగ క్షేమాలతో పాటు ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను సామాన్యుడికి అందుబాటులో లేకుండా చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటు న్నారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి సూరిబాబు, గాడి రాజు, పట్టా లక్ష్మణ్, మైల శ్రీనుబాబుదేవు జమిందార్, కాకర్ల బుజ్జి చౌదరి, మాజీ ఎంపీటీసీ పంపన సత్య, కోన వెంకట లక్ష్మి, వాసంశెట్టి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Known to all that applicant **Kalluri Swami Sivanandha Venkatesh, S/o. Venkata Ramana Murthy** and Co-Applicant **Kalluri Surya Naga Venkata Annapurna, W/o. Kalluri Swami Sivanandha Venkatesh** have been sanctioned a Housing Loan by **Repco Home Finance Ltd.,** for Purchase of Plot in East Godavari District,Rajahmundry District Registry, Rajahmundry Urban Mandal, in Rajahmundry Municipal Corporation, Rajahmundry Revenue Ward No.37, Municipal Ward No.42,in R.S.No.37/1, Land Approved by D.T.P.,under C.R.No.404, dated 06.09.1947 under L.P.No72/47, as per the Approved Layout plot No.4, and 12 in Which 1350 Square Yards in Which Plot No.4 site on Northern side 172.91 Square Yards or 144.57 square meters of site,and ACC sheet shed therein bearing Door No.23-11-6/10, bounded, and measured by:

EAST : Site belongs to others - 30.0 ft
SOUTH: Remaining site in this plot number- 50.0 ft
WEST : Joint lane - 32.03 ft
NORTH : Municipal road - 50.0 ft

Within the above Boundaries 172.91 square yards or 144.57 Square meters of site, and above door numbered ACC sheet shed therein with 300 sft., Including Eletrical service connection No. 1432040104148043 and Electrical deposit therein, and with all usual,and Easumentary Rights. is in favor of G Sri Rama Dora Babu & G Veera Venkata Subrahmanyam proposed to sell the same to Kalluri Swami Sivanandha Venkatesh and the same to mortgaged by Kalluri Swami Sivanandha Venkatesh in favour of **Repco Home Finance ltd.,** Rajahmundry Branch to avail Housing loan for Purchase of Plot of Rs.19,78,978/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

S. Sri Ramachandra Murthy, Advocate
Office : D No.78-14-16, SBI Colony,
Symala Nagar, Rajahmundry.

రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : శీతాకాలంలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి వారికి రగ్గులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎల్. ఎస్. ఎం. సంస్థ డైరెక్టర్. ఎం.దేవ సహాయం పేర్కొన్నారు. అచ్యుతాపురం గ్రామపంచాయతీ పరిధి శ్రీరంగపట్నం గ్రామంలో లివింగ్ శాక్రిఫైజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 50 మంది వృద్ధులకు,వితంతువులకు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవ సహాయం మాట్లాడుతూ సంస్థ ద్వారా అనేకమంది పేద ప్రజలకు 25 సంవత్సరాల నుండి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో అనేక సేవా కార్యక్రమాలు, సహాయ సహకారాలు అందజేశామని తెలిపారు. శీతాకాలం సందర్భంగా గత సంవత్సరం డిసెంబర్ నెలలో1200 మంది పేద ప్రజలకు రగ్గులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సంస్థ ట్రెజరర్ ప్రేమకుమారి మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ముమ్మిడి సర్వేశ్వరరావు, కాలింగ రమణ, గ్రామ పెద్దలు గుడి చుట్టి సత్యనారాయణ, ముమ్మిడి రాంబాబు, నీలపాల నారాయణ సంస్థ సభ్యులు డి. కనకరాజు, ఎం .దుర్గాప్రసాద్, బి. కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల కడుపు కొట్టిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : నిరుపేదల ఆకలి తీర్చడానికి తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వాటిని మూసేసి నిరుపేదల కడుపు కొట్టిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి అన్నారు. మంగళవారం స్థానిక అన్న క్యాంటీన్ వద్ద చిన తాడేపల్లి కి చెందిన పాస్టర్ పరిమి శేషగిరి, ఉషా కుటుంబ సభ్యులు సౌజన్యం తో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల బాబ్జి మాట్లాడుతూ నవరత్నాల పథకాల పేరుతో పేదలను మోసం చేస్తూ అభివృద్ధి పథకాలను పక్కదోవపట్టించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ నిధులను వారికి అందకుండా సంక్షేమ పథకాల పేరుతో వారి అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ పేదల పక్షపాతి తెలుగుదేశం అన్నారు. తెలుగుదేశం పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పరిమి రవికుమార్, పెంటపాడు మండల పార్టీ అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ దాసరి అప్పన్న, నాయకులు వాడపల్లి సుబ్బరాజు, ముప్పిడి రమేష్, మెరుపో సంతోష్, చెప్పుల వాసు తదితరులు ఉన్నారు.

భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర-ఉంగుటూరు: ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా మంగళవారం నారాయణపురం కాలవ గట్టు వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. నిర్వాహకులు బొబ్బిలి వెంకటరత్నం దంపతులు అన్న సమారాధన ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు సోదరుడు చిన్నబాబు, చేబ్రోలు సొసైటీ చైర్మన్ ఎలిశెట్టి పాపారావు బాబ్జి, మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగారావు, ఎంపీటీసీ సభ్యుడు బండారు నాగరాజు, ఉప సర్పంచి అడపా శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీ రాణి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అడపా శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో: ఉంగుటూరు జాతీయ రహదారి పక్కన ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద ముక్కోటి ఉత్సవం సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు సుంకర వెంకట్రావు తగిన ఏర్పాట్లు చేశారు.

ప్రశ్నిస్తే దాడులు చేయటం దారుణం

విశాలాంధ్ర- ఉంగుటూరు: ప్రశ్నిస్తే దాడులు చేయడం దారుణమని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి ధర్మరాజు పేర్కొన్నారు. మంగళవారం ఉంగుటూరు జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలో దళిత యువత ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల పథకాలను రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ప్రజల్లో ఆదరణ కోల్పోతుండటంతో ప్రతిపక్ష నాయకులు పై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. మహాసేన రాజేష్ ప్రభుత్వ పనితీరును నాయకుల అవినీతిని ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు వారి బండారంబయట పెడుతుండటంతో ఆందోళన చెంది దాడులకు దిగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి గంగమోలు చిన్న రత్తయ్య గారు, ఇల్లిందల సురేష్, మీసాల ప్రసాద్ బోనాల నారాయణ, కొమ్ము పెద్దిరాజు,వడ్డీ వెంకట్, దౌలురి సునీల్, పాకా ప్రేమ్ కుమార్, మూదునూరి ప్రసాద్, తోట పవన్, గెడ్డం వెంకటేష్, బోయిన రాంబాబు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీకి ఎంపికైన తాడేపల్లి గురుకుల పాఠశాల

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : కేంద్ర ప్రభుత్వ నిధులతో విద్య, మౌలిక వసతులు అందించి విద్యార్థులను అత్యున్నత స్థానంలో నిలిపేందుకు ఏర్పాటు చేసిన పియంశ్రీ విద్యాపథకానికి పెదతాడేపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎంపికయ్యిందని రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డిప్యూటి డైరెక్టర్ గంగాభవాని అన్నారు. మంగళవారం గురుకుల పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న భోజన వసతి మౌలిక సదుపాయాలు, కంప్యూటర్ విద్య, త్రాగునీటి సదుపాయం, విద్యాబోధన తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గంగాభవాని మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ పాఠశాలల మాదిరిగా రాష్ట్రంలోని కొన్ని పాఠశాలలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వనరులు సమకూర్చేందుకు పియంశ్రీకి ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా పెదతాడేపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలకు పియంశ్రీ పథకానికి ఎంపిక కావడంతో రాష్ట్ర పరిశీలకులుగా తాము పరిశీలించినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధితో కూడిన ఉపాధ్యాయుల సహకారంతో ఈ పథకం ద్వారా విద్యా బోధన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పి. శ్యామ్ సుందర్, మండల విద్యాశాఖ అధికారి వి. హనుమ, పాఠశాల ప్రిన్సిపాల్ బి. రాజారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వి.ఆర్.వి.లు పాల్గొన్నారు.

బైరి నరేష్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : హర హర సుతుడు శ్రీ అయ్యప్ప స్వామి జన్మ రహస్యాలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై చట్టపరంగా చర్యలు

తీసుకోవాలని కోరుతూ కొయ్యలగూడెంలో జాతీయ రహదారిపై కొయ్యలగూడెం మండల అయ్యప్ప స్వామి సంఘాల హిందూ భక్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. హిందువులు ఆరాధ్య దైవంగా కొలిచే అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ ను కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ భక్తులంతా పాల్గొన్నారు.

గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను విస్తృతంగా అందించాలి

విశాలాంధ్ర - భీమవరం : ఫ్యామిలీ డాక్టర్ సేవలను గ్రామాలలో విస్తృతంగా అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గ్రామస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అత్యుత్తమంగా నిర్వహించిన డాక్టర్లను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అభినందించారు. గ్రామ స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లను ప్రోత్సహించేందుకు ప్రతినెల రాష్ట్రస్థాయిలో డాక్టర్లను ఎంపిక జ్ఞాపికలను అందజేయడం జరుగుచున్నది. డిసెంబర్ నెలలో పశ్చిమగోదావరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయబడిన ఐదు మంది డాక్టర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ఈ

సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పరీక్షలు చేయించు కుంటున్న వారి సంఖ్యలో ప్రతినెల పెరుగుదల ఉండాలన్నారు.

రక్తహీనత పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన హై రిస్క్ ప్రెగ్నెన్సీలలో ఈ నెలలో డెలివరీ అయ్యేవాళ్ళు 17 మంది ఉన్నారని, వారిలో ఇప్పటికే 14 మంది డెలివరీ కాగా ముగ్గురు డెలివరీ కావాల్సి ఉందని వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగు సూచనలు చేయడంతో పాటు, సుఖ ప్రసవం అయ్యేలా జాగ్రత్తలు వహించాలన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా జ్ఞాపికలను అందుకున్న వారిలో పి. హెచ్.సి ల వారీగా పెదకాపవరం, ఐరగవరం, ఆలమూరు, ఉండి, పెనుమంట్ర లలో పనిచేస్తున్న డాక్టర్ ఎస్.కె సద్దాం హుస్సేన్, డా.మౌనిక, డా.ప్రదీప్ కుమార్ డా.ధర్మ తేజ, డా.వై అనూష ఉన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డి.మహేశ్వరరావు, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ భాను నాయక్ పాల్గొన్నారు.

వ్యాపార వర్గాలపై భారం మోపిన ప్రభుత్వం

విశాలాంధ్ర-నూజివీడు: వ్యాపార వర్గాలకు జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధమయిన లబ్ది చేకూర్చిందో తెలపాలని తెలుగుదేశం ఏలూరు పార్లమెంట్ వాణిజ్య సెల్ అధ్యక్షులు కెకె.బాబు, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. మంగళవారం ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నూజివీడు పట్టణంలో వ్యాపార వర్గాలతో కలిసి నిర్వహించారు.ఈ నాయకులు మాట్లాడుతూ ఏ వ్యాపారమయిన ప్రజల జీవనప్రమాణాలు బాగుంటేనే ముందుకు వెళుతుందని కాని రాష్ట్రంలో అటువంటి పరిస్థితులు లేవని విమర్శించారు.ఇబ్బందులలో వున్న వ్యాపారులకు ప్రోత్సాహకాలు అందించకుండా పన్నుల పేరుతో నష్టం చేకూర్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు చిన్నం సత్యనారాయణ,కందుల సత్యనారాయణ,పైడి హేమకుమార్,మాటూరి కిషోర్,నూజివీడు పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్,మండల తెలుగుదేశం అధ్యక్షులు ముసునూరు రాజా తదితరులు పాల్గొన్నారు.

మినుము ఈక్రాప్ నమోదును పూర్తి చేయండి

విశాలాంధ్ర-మండవల్లి: రబీ మినుము పంటకు ఈక్రాప్ సకాలంలో పూర్తి చేయాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు జి.వెంకటమణి అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయంలో గ్రామవ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం ఏడిఎ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈసందర్భంగా ఏడిఎ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పిఎం కిసాన్ సాయం పొందగోరే రైతులు ఈకెవైసి చేయించుకునేలాగా చైతన్యం చేయాలని వివిఎలకు సూచించారు.ఏవో షేక్‌జరీనా మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డు తీసుకున్న అయిదుగురు రైతులను ఒక జెఎల్‌జి గ్రూప్‌గా చేసి బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించాలని వివిఎలకు వివరించారు. కార్యక్రమంలో వివిఎలు పాల్గొన్నారు.

8న బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం సమావేశం

విశాలాంధ్ర - పాలకొల్లు: కాకినాడ శ్రీ బాల త్రిపుర సుందరి ఆలయంలో ఈనెల 8న ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సమాఖ్య (ఏపీ బీఎస్ఎస్ఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు నిట్టల వెంకట శివ శైలజ మంగళవారం మీడియాకు తెలిపారు. పాలకొల్లులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమండ్ర సాయి సురేష్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బండివారిగూడెం విద్యార్థిని నవోదయకు ఎంపిక

విశాలాంధ్ర-టి.నరసాపురం : మండలంలోని బండివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని కొలుకులూరి వైష్ణవి జవహర్ నవోదయ లో 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. స్థానిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న వైష్ణవి ఇటీవల వెలువడిన రెండో జాబితా ఫలితాల్లో నవోదయకు 6వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థినిని స్థానిక సర్పంచ్ నాళం శిరీష,ఎంపిటిసి సభ్యురాలు చింతం నాగమణి పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు వైష్ణవిని అభినందించారు.

వైసీపీకి ఓటమి భయం

విశాలాంధ్ర - ఏలూరు : టీడీపీ అధినేత చంద్రబాబు సభలకు అశేష జనవాహిని రావడంతో జీర్ణించుకోలేక వైసీపీ ప్రభుత్వం సభలు, ర్యాలీలు నిర్వహించకూడదని ఆంక్షలు విధించిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జీ బడేటి చంటి విమర్శించారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందనడానికి ఈ జీఓ నే ఉదాహరణ అని ఆయన ఎద్దేవా చేశారు. ఏలూరులోని 35వ డివిజన్ 12 పంపుల సెంటర్ వద్ద టీడీపీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో బడేటి చంటి పాల్గొని, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అణగద్రొక్కేందుకు ప్రభుత్వం జీఓ నెం.1 ను తీసుకొచ్చిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వానికి అంతిమకాలం దగ్గరపడిందని, అందుకే ఇటువంటి నిరంకుశ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అవినీతి, అరాచక, భూకబ్జాల పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. రూ.3 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పి, మాట మార్చి విడతల వారీగా పెంచుతూ వచ్చారని, ఇప్పుడు ఉన్న పెన్షన్లనే తీసివేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లేపల్లి రాజు, క్లస్టర్ ఇంఛార్జీ బొరోతు బాలాజీ, డివిజన్ ఇంచార్జ్ అలజింగి శ్రీనివాసరావు, బోర ప్రసాద్, భీమవరపు పాపారావు, బంక రామ్మోహన్రావు, తంగేటి మనోహర్, కాగాని సురేష్, ఆకుల రంగారావు, శాషిపు వెంకటేశ్వరరావు, లొట్టి రమేష్, ఈదుబిల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ చిత్రకారుడు మార్లపూడి ఉదయ్ కుమార్ హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చరిత్రను తెలిపే విధంగా చిత్రాలను అక్కడికక్కడే పెయింటింగ్ చేశారు. ఈ చిత్రకళా ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పి.రమణారెడ్డి, కార్యదర్శి జి సత్తిబాబు, బాలు ఆర్ట్స్, నీల్ కమల్ ఆర్ట్స్, భద్రం, ఎస్ కే డి రవి, సాయికృష్ణ ఆర్ట్స్, శంకరం ఆర్ట్స్, జెస్సి ఆర్ట్స్, నాగేంద్ర ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : మహిళలు సావిత్రిభాయిని ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంఘం అధ్యక్షులు వెలగల దుర్గారావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని రచయిత్రి కీర్తిశేషులు ఏవిడి సత్యనారాయణమ్మ,

కుమార్తె వెంకటరమణ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతి మహిళ చదువుకోవాలన్నారు. అట్టడుగు వర్గాల మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి, భారతదేశ సంఘసంస్కర్త ఉపాధ్యాయినిగా , రచయిత్రి సావిత్రిబాయి పూలే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాడిచర్ల సోమేశ్వరరావు, తాడిగడప ఆంజనేయరాజు, మద్దిబోయిన శ్రీను, తగరం కిరణ్ కుమార్, పంది శ్రీను, ఏవీ సీతారామరాజు, కళాశాల ఉపాధ్యాయులు జ్యోతి కిరణ్మయి, హిమబిందు, సుజాత, అనంతలక్ష్మి, శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే సేవలు ఎనలేనివని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,బీసీ ఎస్ సి, ఎస్ టి మైనార్టీ హక్కుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా

మంగళవారం బీసీ, ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ హక్కుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక హెచ్. డి. ఆర్ .త్రివేణి ప్రసాద్ జూనియర్ కళాశాలలో బీసీ నాయకుడు చిట్టిబోయిన రామలింగేశ్వర రావు అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలు తొలగిపోవాలంటే మూఢ నమ్మకాలు చెదిరిపోవాలంటే అది విజ్ఞానం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ బి ఆర్ ప్రసాద్,తెలుగు యువత నాయకుడు కోనేటి చంటి, టిఎన్‌టియుసి పట్టణ అధ్యక్షుడు కొంచాడ ప్రసాద్ ,ఏలూరు జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి గుల్లపూడి శ్రీదేవి ,తెలుగు యువత నాయకులు చిత్తపురి దుర్గేష్, మల్లిపూడి నవీన్, ఎస్సీ నేత తాళ్లూరి వెంకటేశ్వరరావు, లోవా ప్రసాద్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్ళిన జనం

విశాలాంధ్ర - సీతానగరం : మండలం నుండి సీఎం సభకు జనం తరలివెళ్లారు. సీతానగరం మండలంలో అన్ని గ్రామాల నుండి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీగా ప్రజలు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో సీఎం జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా నిర్వహించిన పెన్షన్ కానుక సభకు తరలి వెళ్ళారు. వీరికి మండల నాయకులు, ఆయా గ్రామాల వైఎస్ఆర్సీపీ నాయకులు సమన్వయం చేసుకుంటూ ప్రయివేటు పాఠశాల, ఏపిఎస్ఆర్‌టిసి బస్సులలో డ్వాక్రా, ఉపాధి హామీ, పెన్షన్ లబ్దిదారులు, సామాన్య ప్రజలు సభకు తరలి వెళ్ళి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోత్స్న, జెడ్పీటీసీ చలమల వెంకటలక్ష్మి సూజిరాజు తదితరులు పాల్గొన్నారు.

10వ డివిజన్‌లో గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - కాకినాడ : 10వ డివిజన్ దుమ్ములపేటలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, కమిషనర్ కె రమేష్, ఇతర అధికారులు, నాయకులు ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు పలు సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించాల్సిందిగా అక్కడే ఉన్న అధికారులకు సూచించారు. కౌడ ఛైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చి ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకోవాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు. మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వాసుపల్లి కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్‌లు మీసాల ఉదయ్ కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, స్థానిక నాయకులు మోసా పేతూరు, ఎరిపల్లి సీతారామ్, తిరిధి జగన్నాథం, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, చవ్వాకుల రాంబాబు, కర్రి శైలజ, కొప్పనాతి సత్యనారాయణ, కంపర బాబి, నగర బీసీసెల్ అధ్యక్షుడు పేర్ల రజనీకుమార్, డిఈ మాధవీ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర - భీమవరం : ఆధార్ నమోదు చేసుకుని 10 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఆధార్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల జీవనశైలిలో ఆధార్ ప్రధాన అంశంగా మారిందన్నారు. 10 సంవత్సరాల క్రితం ఆధార్ పొంది అనంతరం అప్ డేట్ చేయించకపోతే ఇప్పుడు జిల్లాలో ఏర్పాటు చేసిన సెంటర్లు ద్వారా అప్ డేట్ చేసుకోవాలన్నారు.ఆధార్ పొందడం ద్వారా ఒక దేశం ఒక రేషన్ కార్డ్ కార్యక్రమం కింద లబ్ధిదారులు దేశంలో ఎక్కడి నుండైనా రేషన్ పొందడం, సులభంగా బ్యాంక్ ఖాతాను తెరవడం, దాదాపు ఒక వెయ్యి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రయోజనాలను లబ్దిదారులు పొందడం, సులభంగా మొబైల్ సిమ్, వివిధ స్కాలర్ షిప్ లు పొందడం, తప్పిపోయిన కుటుంబ సభ్యులను ఆధార్ సాయంతో తిరిగి వారి కుటుంబాలతో కలపడం, ఆదాయపు పన్ను చెల్లింపుదారులైతే ఐ.టి రిటర్నులను సులభంగా ఇ-వెరిఫై చేయడం వంటి ప్రయోజనాలను పొందవచ్చన్నారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ అప్ డేట్ మార్చి 2023 వరకు ఉచితంగా చేయబడుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి నిర్ణీత రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అప్ డేట్ చేసుకోకపోతే ఆధార్ వినియోగానికి ఆటంకం కలుగుతుందన్నారు. జిల్లాలో 515 సచివాలయాలు ఉండగా ప్రతి ఐదు సచివాలయాలు పరిధిలో ఒకటి చొప్పున 103 ఆధార్ సెంటర్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వీటితో కలిపి జిల్లాలో మొత్తం 384 ఆధార్ సెంటర్లు వినియోగంలో ఉన్నాయన్నరు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో బిడ్డ పుట్టిన వెంటనే ఆధార్ నమోదుకు ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి మురళి, ఆధార్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ అండ్ జిల్లా జిఎస్ డబ్ల్యూఎస్ ఆఫీసర్ కెసిహెచ్ అప్పారావు, యు డి ఎ ఐ అసిస్టెంట్ మేనేజర్ బి.వరప్రసాద్, ఇ-గవర్నెన్స్ జిల్లా కోఆర్డినేటర్ ఎం. హేమ శేఖర్, కమిటీ సభ్యులు బి.సుజాత రాణి, వేణుగోపాల్, డి.మహేశ్వరరావు, ఆర్.వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పెన్షన్‌కు కొత్తగా 7,123 మంది

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం : జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక జిల్లాలో అర్హులైన 2, 22, 974 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.60కోట్ల84 లక్షలు లబ్ధి దారులకు అందించుట జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు.జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కొత్తగా 7,123 మందికి లబ్ధి కలగజేయడం జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు.తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి మంగళవారం పెన్షన్ పెంపు వారోత్సవాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భీమవరం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ భీమవరం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర. వెంకటస్వామి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి.కుటుంబ రావు,డిఆర్డీఏ పిడి వేణుగోపాల్ ,డి ఎల్ డి వో కే సి హెచ్ .అప్పారావు, పింఛన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.పెన్షన్ లబ్ధిదారులు వైఎస్సార్ పెన్షన్ కానుకను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులకు రూ.60.84 కోట్ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తదితరులు అందజేశారు. పెన్షన్ డబ్బులను వృద్ధులకు అందించారు.

3 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు వారోత్సవాలు

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు జిల్లా లో 2,30,857 మందికి సంబంధించి పెన్షన్ రూ.2500 నుండి రూ.2750 లకు పెంపుతో పాటు, 8,092 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడము జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు చెప్పారు.మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రాజమండ్రిలో వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఏలూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు,డి ఆర్.డి. ఏ పిడి ఆర్.విజయరాజు,ఏలూరు నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ బాపిరాజు ,పలువురు పెన్షన్ దారులు,తదితరులు వీక్షించారు.అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కొత్తగా మంజూరీ అయిన వారికి జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,30,857 మంది పెన్షన్లకు పెంచిన మొత్తం కింద ప్రతి నెలా అదనంగా రూ.6.34 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వీటితోపాటు జిల్లాలో మిగిలిన పెన్షన్ల తో కలిపి మొత్తము 2,73,866 మందికి రూ.75.89 కోట్లు జనవరి 1వ తేదీ నుండి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.డిఆర్ డిఏ పిడి ఆర్.విజయరాజు మాట్లాడుతు జిల్లాలో నేటి నుంచి పెన్షన్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అట్టడుగు వర్గ మహిళల ఆశాజ్యోతి సావిత్రిబాయిపూలే

విశాలాంధ్ర - కాకినాడ : సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా కరప మండలం పెద్దాపురప్పాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ కాకినాడ, హెల్త్ అవేర్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై ముద్దన వెంకటేష్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, హెల్త్ అవేర్ అధ్యక్షులు అలై డా చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని, అట్టడుగు వర్గాల ప్రజల, ముఖ్యంగా మహిళల హక్కుల సాధన కోసం పోరాడి ఉన్నత విద్య వల్లే హక్కుల సాధన సాధ్యమని మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విశిష్ట అతిథి అలై వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే చేసిన పోరాటాల వల్లనే ఈరోజు సమాజంలో స్త్రీలు గౌరవింపబడుతున్నారని, భారతదేశ రాష్ట్రపతిగా ఈరోజు ఒక స్త్రీ ఉన్నదంటే దానికి ఒక రకంగా సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల త్యాగాల కారణమని అన్నారు. ఎన్సిసి మాస్టర్ తెలగని వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ సావిత్రిబాయి పూలే వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కోరారు.కార్యక్రమంలో పెద్దాపురప్పాడు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 15 మంది ఉపాధ్యాయురాలులను సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఎస్ శ్రీనివాసు, స్కూల్ పిడిబివివిఎస్వి ప్రసాద్, ఆ లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాకేష్, క్లబ్ కార్యదర్శి అలై వనుం ఉపేంద్రనాథ్, సేవాసక్తి క్లబ్ కార్యదర్శి నాగేంద్ర, స్వాతి హెల్పింగ్ హాండ్స్ క్లబ్ సభ్యులు, హెల్త్ అవేర్ సంస్థ సభ్యులు, స్కూలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.